

వివరాలు మెయిన్‌లో

**సబ్ స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 16 సెప్టెంబరు, 2024 | పేజీలు : 4


# నైజాంను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్టులదే



### సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే...

### సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/దేవరకొండ** : నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించినది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గ్రామంలో అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. సిపిఐ దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో శనివారం రాత్రి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. గ్రామశాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి అధ్యక్షత వహించిన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న పడమటిపల్లి గ్రామంలో నాడు కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి బాసటను అందించి నాడు కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవానికి ఉద్యమంలో ఒకరైన పల్లా పర్వత్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసిన పల్లా కిష్టారెడ్డిల వారసత్వపు పోరాట గడ్డ పడమటిపల్లి అని అన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి దేపా సుదర్శన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి రామస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, కౌన్సిల్ సభ్యులు బుచ్చిరెడ్డి, కనకాచారి, శైలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, వెంకట్రాములు, యాదయ్య, నీలా వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మీ నారాయణ, ఉప్పలయ్య, రవి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్ పాల్గొన్నారు.



### ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు : పల్లా దేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/చందపేట** : నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. మూడవ రోజు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మూడుదండ్ల గ్రామంలో ర్యాలీ, సభ నిర్వహించి ప్రారంభమై మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, కనకాచారి, రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, పాండు, పాండురంగారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

### సాయుధ పోరాట తొలితరం నాయకుడు వాకిటి సాయి రెడ్డి

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : మండలం మసీదు గూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవాల సందర్భంగా సాయుధ పోరాట యోధుడు వాకిటి సాయి రెడ్డి స్థూపం వద్ద సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లా కార్యదర్శులు గోదా శ్రీరాములు నెల్లికంటి సత్యంలు హాజరై ఆయన స్థూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శులు పల్లె శేఖర్ రెడ్డి, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, మసీదు గూడెం మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,సాయిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరుగుతున్న ముత్యాలమ్మ జాతరలో భాగంగా ముత్యాలమ్మ అమ్మవారిని మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే హుజూర్‌నగర్‌లో జరిగే ముత్యాలమ్మ జాతరకు ప్రత్యేకత ఉందన్నారు. లోక కళ్యాణార్థం అక్టోబర్ 27న హుజూర్‌నగర్‌లో నిర్వహించే మహారుద్రాభిషేకం వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, గజ్జి ప్రభాకర్, ఓరుగంటి నాగేశ్వరరావు, కీత మల్లిఖార్జున్, గుండా శ్రీను, అశోక్, కీత సుధాకర్, విజయ్, చిట్యాల అమర్ నాధ్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

# వేతనం కోసం ఎదురు చూపులు!

### హోంగార్డులకు తప్పని వెతలు!

### పక్షం రోజులైనా అందని వైనం

### సర్కార్ కరుణ కోసం పడిగాపులు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** పోలీస్ అధికారులతో పాటు నిత్యం ప్రజలకు సేవలు చేస్తున్న హోంగార్డులు వేతనం కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. మొదటి తారీకున అందాల్సిన వేతనాలు పక్షం రోజులు దాటిన అందకపోవడంతో ఇల్లు గడవక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో అధికారుల కంటే ముందు వేతనాలు అందుకున్నవారు కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తరువాత సీన్ రివర్స్ కావడంతో సర్కార్ కరుణ కోసం పడిగాపులు కాస్తున్నారు.



పోలీసులకు ప్రజలకు అనుసంధానకర్తగా ఉండేందుకు మురార్జీదేశాయ్ హోంగార్డు వ్యవస్థను తీసుకవచ్చారు. మొదట వీరితో కేవలం 3 నుండి 5 గంటలు పని చేయించుకునే వారు. కాని రానురాను పోలీస్ శాఖలో పనిభార పెరగడం, సిబ్బంది కొరతతో వీరి సేవలను పూర్తి స్థాయిలో పాలకులు వినియోగించుకుంటున్నారు. దీనికి తోడు నిరుద్యోగంతో బాధపడుతున్న అనేక మంది యువకులు ప్రభుత్వ ఉద్యోగం వైపు చూడకుండా కనీసం హోంగార్డు పోస్టునైనా దక్కించుకునేందుకు క్యూ కడుతున్న పరిస్థితి. పోలీస్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 18వేల మంది హోంగార్డులు పని చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 302 మంది ఉద్యోగాలు నిర్వహిస్తుండగా ఇందులో 30మంది వరకు డిప్యూటేషన్‌పై ఫైర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖలో ఈ హోంగార్డులదే కీలకపాత్ర. అధికారుల వాహనాల డ్రైవర్లుగా, ట్రాఫిక్ కంట్రోల్, కార్యాలయాల్లో కంప్యూటర్ వర్క్ లో (మిగతా2లో)

# ఘనంగా గణనాథుడికి పూజలు



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ః** మున్సిపల్ పరిధిలోని కేశరాజు పల్లి 3వ వార్డులో ఆదివారం శ్రీరామాలయ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ యూత్ లీడర్ గాలి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఆది దేవుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రముఖ వైద్యులు ఊర రాంమూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రముఖ వ్యాపారవేత్తలు చల్లా లక్ష్మీకాంత్, లక్ష్మీప్రసాద్‌లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, ముప్పారపు నాగేశ్వర్ రావు, ముద్ద భిక్షపతి యాదవ్, కలలేకర్ దినేష్ కార్తీక్, కుక్కడపు భిక్షం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** సోమవారం మండల వ్యాప్తంగా జరిగే గణేషుని నిమజ్జనంలో ఉత్సవ కమిటీల సభ్యులు జాగ్రత్తలు పాటించి, నిమజ్జనంను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శోభాయాత్రలో మద్యం సేవించకూడద న్నారు. కండిషన్ ఉన్న వాహనాలను ఉపయోగించి నిమజ్జనానికి వెళ్ళాలని అన్నారు. పోలీసుల సహాయం కొరకు డయల్ 100కు గాని, ఫోన్ నెంబర్ 8712670226కు గాని ఫోన్ చేయాలని అన్నారు.


**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని గణేష్ నగర్‌లో ప్రతిష్ఠించిన గణేషునికి ఆదివారం కోమండ్ల దశరథ వెంకటమ్మ, కొమ్మినేని ఆంజనేయులు మాధవి, కామిశెట్టి సుభాష్ మౌనిక, ముడిగె శేఖర్ సునిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన సిఐ కే. ధనుంజయ్, ఎస్ఐ ఎం. రామ్మూర్తిలు ఉత్సవ కమిటి సభ్యులకు నిమజ్జనం రోజు పాటించవలసిన జాగ్రత్తలను తెలియజేసి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కేతావత్ మునానాయక్, చిలుకూరి జగదీశ్, నాగార్జున వెంటాచారి, సత్యనారాయణ, శంకర్, అరవింద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ:** గణపతి నవరాత్రులలో చివరి రోజు అయిన ఆదివారం పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** అమ్మనబోలు గ్రామంలో వినాయక మండపాల వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాం, రాపోలు వెంకటేశం, జక్క మురళి , అర్చకులు శివ ప్రసాద్ చారి, డాక్టర్ పోచం వెంకటేశ్వర్లు స్వామి గౌడ్ కాటన్ గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ః** వినాయకుని నవరాత్రి ఉత్సవాలు భాగంగా పట్టణంలోని 48వ వార్డు ఎన్‌జి కాలనీలోని వినాయక విగ్రహం వద్ద ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి ,డిఎస్‌పి శివ రామ్ రెడ్డిలు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యమా కవిత దయాకర్, కాలని అధ్యక్షుడు నాంపల్లి మనోహర్, పరేపల్లి శ్రీనివాస్,సోమిరెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తరుణ్,రాజు ,సోమయ్య,గణేష్,చైతన్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక వాసవి భవన్‌లో ఆదివారం ప్రత్యేక పూజలు, శ్రీ లక్ష్మీ గణపతి హోమము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాల్వాయి భాస్కరరావు, ఇదు కుల్ల బిక్షమయ్య, పసునూరి పాండురంగయ్య, అలంపల్లి కిషన్, గంధం భాస్కర్, బండారు రమేష్, గర్రె వెంకన్న, కందగట్ల శ్రీనివాస్, పభతి ప్రసాద్, ఇడుకుల్ల సంపత్,పసునూరి దయాకర్, దేవరశెట్టి నారాయణ,బండారు రాంబాబు,పసునూరి శ్రీనివాస్, సురా రేన్ కుమార్,పసునూరి రమేష్, శ్రీనివాస్, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండల కేంద్రంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా సహయ కార్యదర్శి భాస్కరుని రఘునాథ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న పూజ కార్యక్రమంలో మోటకొండూర్ ఎస్ఐ పాండు, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణలు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ యూత్ సభ్యులు దేవసాని నాగరాజు, వంశిధర్ రాజు , అయ్యప్ప సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్యసిద్ధి లభిస్తుంది...జాల నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/చందపేట :** గణనాథున్ని ప్రార్థించడం వలన సకల ఆటంకాలు వైదొలిగి కార్యసిద్ధి లభిస్తుందని పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు. చిత్రియాల గ్రామంలో ఆదివారం శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణపతి వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో జాల నర్సింహారెడ్డితో పాటు సిఐ సురేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య, విజ్ఞానం, వినయ ప్రధాత వినాయకుడు అని విఘ్నాలను తొలగించి సకల అభిష్టాలను సిద్ధింపజేసే ఆది పూజ్యుడు విఘ్నేశ్వరుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, మాజీ జెడ్పిటిసి బుజ్జి, మాజీ ఎంపిపి పార్వతి, సర్వయ్య, వెంకటయ్య, తిరుపతయ్య, యాదయ్య, వెంకటయ్య, రవి, కిష్టయ్య, బలరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.







## గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...

**ప్రజాపక్షం/నందికొండ :** రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబర్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం, ఆరు గారెంటీల పథకాలలో భాగమైన మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ, సంఘమిత్ర వద్ద సంఘమిత్ర ఈఓ వెంకటయ్య, కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రభుత్వం అర్హులైన వారికి రూ.500కే సిలిండర్ అందిస్తోందని, అభయహస్తంను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని,జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అయితే మొత్తం 410 మంది లబ్ధిదారులు ఈ పథకాన్ని వినియోగించుకోనున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నిరంజన్, హరి, సురేష్, విక్రమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గోవుల పట్టివేత

**ప్రజాపక్షం/చింతపల్లి:** అక్రమంగా తరలిస్తున్న లేగ దూడలను, గోవులను పట్టుకొని గోశాలకు తరలించినట్లు స్థానిక ఎస్ఐ బి యాదయ్య తెలిపారు. కొండమల్లేపల్లి నుండి హైదరాబాద్‌కు డీసిఎం వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న గోవులను, లేగ దూడలను ఆదివారం మండల కేంద్రంలో పట్టుకున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు. పట్టుకున్న గోవులను వెల్దండ గోషాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గోవులను ఆక్రమంగా తరలిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వేతనం కోసం ఎదురు చూపులు!

(మొదటి పేజీ తరువాయి)

అధికంగా పని చేస్తున్నారు. అధికారులు తమ విధులను పక్కకు పెట్టి ఇతర పనుల్లో ఉన్నా వీరు మాత్రం 24 గంటలకు విధులు నిర్వర్తించాల్సిందే. ట్రాఫిక్‌లో విధులు నిర్వహించే వారు రోజుకు 6 గంటలు, కంప్యూటర్ వర్క్ చేసే వారు 8 గంటలు, డ్రైవర్లు 24 గంటలు విధులు నిర్వర్తించి మరో 24 గంటలు విశ్రాంతి తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలో ఉంది. కానీ వీరు మాత్రం ప్రతి రోజు అధికారుల కన్నా ఎక్కువగా చెమటోర్చి పని చేస్తున్నారు. ఇంత చేసినా వీరి వేతనం నెలకు రూ. 28వేలు మాత్రం. ట్రాఫిక్‌లో పని చేస్తున్న వారికి అదనం 30 శాతం వేతనం చెల్లిస్తారు. వీరితో పాటు విధులు నిర్వహించే పోలీసుల వేతనాలు చూస్తే లక్షల్లో ఉంది.

**భద్రత లేని ఉద్యోగం...**

24 గంటల పాటు ప్రజలకు సేవలు అందిస్తున్నా హోంగార్డులకు మాత్రం ఉద్యోగ భద్రత కాని ఆరోగ్య భద్రత అంటూ ఏమి లేవు. దీనికి తోడు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, ఆన్ డ్యూటీలో పని చేస్తూ అకాల మరణం పొందిన వారి కుటుంబానికి ఆదుకునేవారు ఏవరు లేరు. పని చేసిన కాలానికే ప్రభుత్వం నుండి వేతనం తప్పా ఏలాంటి ప్రయోజనం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హోంగార్డులు మరణిస్తే కారుణ్య నియామకాలు చేస్తామని హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు.

**పక్షం రోజులైన అందని వైనం**
**సర్కార్ కరుణ కోసం పడిగాపులు**

ప్రజా సేవలో ముందుంటున్న హోంగార్డులకు పక్షం రోజులు దాటిన వేతనం మాత్రం అందలేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వీరికి అధికారుల, పోలీస్ సిబ్బంది కన్నా ముందుగా ప్రతినెల మొదటి వా రంలో వేతనాలు అందేవి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత ఈ సీన్ పూర్తిగా రివర్స్ అయిందని హోంగార్డు లు ఆవేదన చెందుతున్నారు. నేడు అధికారులు, పోలీసులకు 1,2 తేదీల్లో వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం హోంగార్డులకు మాత్రం ప్రతినెల 10తేదీ తరువాతనే వేతనాలు చెల్లిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. నెల ప్రారంభంలోనే కుటుంబ పోషణకు నిత్యవసర సరకులు, ఇంటి అద్దె, కరెంటు బిల్లు ఇలా చెప్పుకుంటూ పోతే వరుసగా చెల్లిచాల్సి ఉన్నా జీతం చేతికందక జేబులో చిల్లిగవ్వలేక హోంగార్డులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. సర్కారు కరుణంచి తమకు ఇస్తు న్న వేతనం ప్రతినెల మొదటి వారంలోనే చెల్లించాలని వేడుకుంటున్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్ రెడ్డి తండ్రి పాశం నర్సింహా రెడ్డి అనారోగ్యంతో మరణించగా స్థానిక మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుడు పాశం నర్సింహా రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్‌లు మురారిశెట్టి మల్లేశం, లోడి రాములు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని పట్టణానికి చెందిన యాప్ ప్యాషన్ యజమాని భీమనబోయిన యాదగిరి అన్నారు. పట్టణ కేంద్రంలోని శివజ్యోతి నగర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు యాప్ ప్యాషన్ ఆధ్వర్యంలో టీ షర్టులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, సీతారం, పాశం వేణుగోపాల్‌రెడ్డి, సురేష్, సాయి, సతీష్, భాస్కర్, రాజేష్, గురువారెడ్డి, శేఖర్ రెడ్డి, మధు, శివ, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

## కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షులు పాశం చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి పాశం నర్సింహా రెడ్డి మృతి చెందగా మాజీ ఎంపిటిసి యాస కవిత మృతుని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయంను మృతుడు పాశం నర్సింహా రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కోరే భిక్షపతి, ఎండి అజీమ్, నాయకులు నాతి రాజు, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, ఎలిమినేటి యెలేందర్, పాశం వెంకట్ రెడ్డి, మల్లా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కొండపల్లి అబ్బసాయిలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకాలను గుర్తించి, 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల పెన్షన్, ఉచిత రవాణా సౌకర్యాలను, కల్పించాలని తెలంగాణ ఉద్యమకారులు ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్‌లు కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకోవడం జరిగింది. ఈ యాత్రకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి , మర్రిగూడ చౌరస్తా నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం తెలంగాణ అమరవీరులందరికీ నివాళులర్పించారు. ఈనెల 27న హైదరాబాద్ లోని హరిహర కళాభవన్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మానం కార్యక్రమం పోస్టర్ ని ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కుక్కముడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు పోతు జ్యోతి రెడ్డి, పటోళ్ల సురేందర్ రెడ్డి, సుదర్శన్, శ్యామల, ఐలయ్య యాదవ్, యాదిరెడ్డి,జానకి రెడ్డి,షేక్ ముస్తఫా, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్,జిల్లా కార్యదర్శి అద్దంకి రవీందర్, ఉపాధ్యక్షులు అప్పల మధు, విద్యుత్ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఉపాధ్యయ పరమేష్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్‌లు అనారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఉద్యమకారుల జన చైతన్య యాత్ర బృందానికి తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న హైద్రాబాద్‌లోని హరిహర కళభవన్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, ఆర్థిక, ఆరోగ్య భారంతో బాధపడుతున్న వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారబోయిన కిరణ్, బొడ్డు కిరణ్, ధరావత్ నాగేశ్వర్ నాయక్, అంజయ్య, సంతోష్ రెడ్డి, పడిదల ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, ఐలన్న, సురేష్ పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి గ్రామంలో అన్నదానం



**ప్రజాపక్షం/భువనగిరి– రూరల్:** నాగిరెడ్డిపల్లి గ్రామంలో స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సాబన్ కార్ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు జక్కా రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాబన్కార్ రామకిషన్, సబన్ కార్ వెంకటేష్, సంతోష్, జాంగిర్, సాయి కుమార్, కార్తీక్ సాయి, ఎలిమినేటి సురేష్ రెడ్డి, పిన్నింటి మధుమోహన్ రెడ్డి, జిట్ట శ్రీకాంత్ రెడ్డి, వాసగోని సాయి, మందడి సురేష్ రెడ్డి జిట్టా సాయి, కళ్లెం రాజు, ఎలిమినేటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/హాలియా :** నేడు నిర్వహించనున్న గణేష్ నిమజ్జనానికి హాలియా మున్సిపాలిటీ పరిధి లోని రెండో వార్డులో గల ఎడమ కాలువ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయకుని ఇక్కడ నిమజ్జనం చేసేందుకు వస్తుంటారు. ప్రతి సంవత్సరం ఆరువందల విగ్రహాల వరకు ఇక్కడ నిమజ్జనం చేస్తుంటారు. గత ఏడాది ఎడమ కాలువకు నీరు రాకపోవడంతో ఆయా గ్రామాల పరిధిలో ఉన్న చెరువులో నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడంతో జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడ తరలివచ్చి నిమజ్జనం చేసే అవకాశం ఉందని అధికారులు అందుకు తగిన విధంగా ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జనం ప్రాంతంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.



## శ్రీనివాస్ ఆశయాలు కొనసాగిద్దాం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో అమరజీవి మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ 9వ వర్ధంతిని ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ శ్రీనివాస్ మరణం ఈ ప్రాంతానికి సిపిఐ పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మండల సహాయ కార్యదర్శి పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, సుర్వి నరసింహా, బద్దుల పెంటయ్య, పల్లె సత్తిరెడ్డి, భీమనపల్లి గాలయ్య, నరసింహ పాల్గొన్నారు.

## ప్రవక్త జీవిత చరిత్ర ప్రతీ ఒక్కరికీ ఆదర్శం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శం గా తీసుకోవాలని డిఎస్పి కె శివరామిరెడ్డి సూచించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా యువకులు పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సురేష్, ఎస్‌డి హాశం, ఎస్ డి జాఫర్, ఎండి మసి ఉద్దీన్ పాల్గొన్నారు.

## పందుల సత్యంకు సన్మానం

**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ జిల్లాలోనే 2024 భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో చండూరు మున్సిపాలిటీ ముందంజలో ఉన్నందుకు గాను పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ను ఆ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ కర్నాటక ఎంఎల్ఏ అభయ్ పాటిల్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసుధన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ , జిల్లా సభ్యత్వ ప్రముఖ్ విద్యాసాగర్‌రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు పోతపాక సాంబయ్య పాల్గొన్నారు.

## మాస్‌లైన్ పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న పోరాటాలు, పార్టీ విధానాలు నచ్చే వివిధ పార్టీల నుండి భారీగా చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగన్న, నరసన్న, సయ్యద్, లింగన్న, రామోజీ పాల్గొన్నారు.





## నిత్యావసరాల పంపిణీ

**ప్రజాపక్షం/అనంతగిరిః** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలేరు వాగు ఉధృతి ధాటికి మండలంలోని చనుపల్లి గ్రామంలో ఉన్న ముంపు ప్రజల ఇండ్లలోకి నీళ్లు రావడం జరిగింది. గ్రామానికి చెందిన ఎన్నారైలు కల్లెం నరసింహారెడి, నల్ల అనంతరెడ్డి, నల్ల మధుసూదన్‌రెడ్డి, కల్వకుంట్ల సాయిరాంలు 75 మంది వరద బాధిత కుటుంబాలకు సహాయర్థకంగా అందచేసిన నిత్యవసర వస్తువులను వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దల చేత ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్ది ధన్వంతరెడ్డి, ఏలేటి వెంకటేశ్వర్‌రెడ్డి, నల్ల నాగిరెడ్డి, గరిడేపల్లి సైదులు, సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, నల్ల కోటిరెడ్డి,రమనబోయిన భద్రయ్య పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతర



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః ప్రతి సంవత్సరం వైభవంగా జరిగే పోంచర్ల ముత్యాలమ్మ జాతరలో భాగంగా మొదటిరోజు ఆదివారం ముత్యాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో గల జడ్పిహైస్కూల్‌లో 2003 04 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం బోగారం సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకోని సంతోషంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివగల నరసింహ, గోదాసు అంజయ్య, గోవర్ధనచారి, హనుమంతు, లక్ష్మణచారి, గోపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరహరి, జలజాక్షి, నర్మద, సంధ్య, శోభా తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవాలు

**ప్రజాపక్షం/చింతలపాలెంః** మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోని ట్యాంకు బజార్ వద్ద ఏర్పాటు చేసిన గణనాధుడు 9 రోజులు విశేష పూజలందుకోవడంతో ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు.గణనాధుడి మండపం వద్ద వేసిన గణనాధుడి లడ్డూ వేలం పాటను రూ.11వేల రూపాయలకు కిష్టాపాటి ఆంధరెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది. వెండి పెన్నును ఎర్రబోలు రాజశేఖర్‌రెడ్డి రూ.10వేలకు కైవసం చేసుకోవడం జరిగింది. గణనాధుడిని వెల్లటూరు కృష్ణానది వద్ద నిమజ్జనం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# భువనగిరిలో జిట్టా విగ్రహం ఏర్పాటుకు కృషి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ప్రజాపక్షం/భువనగిరి : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్నికీ వేగుచుక్కగా నిలిచి రాష్ట్ర సాధన ఉద్యమ నేతగా మారిన జిట్టా బాలకృష్ణరెడ్డి మరణం తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తీవ్రమైన లోటని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణరెడ్డి సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపూరి సోమన్న తన కళా బృందంతో నివాళులు అర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి జిట్టా చేసిన కృషిని గుర్తు చేసున్నారు. మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోత్నక్ ప్రమోద్ కుమార్, జిట్టా బాలకృష్ణరెడ్డి కుటుంబ సభ్యులు,ఆయన అభిమానులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిమజ్జనాలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణంలో ఉన్న యువకులు అందరూ కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరం కలిసి పెద్ద ఎత్తున సంతోషంగా గణనాధుని నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గణేష్ నిమజ్జనం ఉత్సవ కార్యక్రమాలకు ఏర్పాట్లు పనులను పర్యవేక్షించారు. మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గణనాధుని నిమజ్జనోత్సవ కార్యక్రమ ఏర్పాట్లు ఒక రోజు ముందుగానే పూర్తి చేశామని భక్త భజన మండలి సభ్యులందర కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అడ్వైజర్లు సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహ చారి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం, శ్రీశైలం అలాగే కావ్య నాగరాజు, బెల్లంకొండ చందు, బండారు జగదీష్, పాములపర్తి లక్ష్మీ నారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలి





ప్రజాపక్షం/మోటకొండూర్: దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ మోటకొండూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు అత్యధికంగా నమోదు చేయించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టి అధ్యక్షులు తండ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ యువతకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎండ కట్టడంలో యువతకు ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మల్గ అశోక్, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, రేగు నాగరాజు, నక్కిర్థ శశి కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం)** : ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి బూత్ అధ్యక్షుడు 200 సభ్యత్వాలు చేయాలని ఆత్మకూరు మండలంలో 8000 సభ్యత్వాలు చేసి రాబోవు గ్రామ పంచాయతీ ఎలక్షన్లో పోటీలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు కృష్ణ, జిల్లా స్పోక్స్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ, మండల సభ్యత ప్రముఖ మేడి సాగర్, మండల కార్యదర్శి బబ్బూరి శివ

### సభ్యత్వ నమోదు ప్రారంభ సమావేశం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నార్కట్ పల్లి మండల అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్ర శేఖర్ పాల్గోని మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూత్ స్థాయి లో 40 శాతం సభ్యత్వాలు చేయ్యాలని ప్రతి ఒక్కరు బిజెపి వైపు చూస్తున్నారని మండలంలో 16 వేల సభ్యత్వాలు అయ్యేటట్లు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, రాష్ట్ర నాయకులు పజ్జూరి వెంకట్ రెడ్డి, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, మల్లెబోయిన రమేష్, అక్కెనపల్లి సత్తయ్య పాల్గొన్నారు.





## రేవంత్ రెడ్డి ,వెంకట్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పేరును హైదరాబాద్‌లోని కోటి మహిళా కళాశాలకు పేరు పెట్టినందుకు ఆదివారం పట్టణంలోని గడియారం సెంటర్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల చిత్రపటాలకు రజక సోదరులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ అధ్యక్షులు నాగిళ్ల మురళి, జిల్లా అధ్యక్షులు చిక్కుల రాములు, భవన నిర్మాణ అధ్యక్షులు ఆమంచి అంజయ్య, మోడ్రన్ ధోబి ఘాట్ ఉపాధ్యక్షులు యలిజాల శంకర్ , మేనేజ్మెంట్ దామ నూరి శ్రీనివాస్ , అక్కెనపల్లి లక్ష్మయ్య , చిలక రాజు యాదగిరి పాల్గొన్నారు.

## అల్లుకున్న బంధం.. వీడేది ఎప్పుడు?



ప్రజాపక్షం/ శాలిగౌరారం : విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలతో విద్యుత్ అంతరాయం జరుగుతున్నది. నకిరేకల్ శాలిగౌరారం ప్రధాన రహదారిలోని అడ్లూరు, శాలిగౌరారం గ్రామాల మధ్య మురారి శెట్టి కృష్ణమూర్తి మామిడి తోట దగ్గర రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు అడ్డు గా ఉన్న చెట్టును తొలగించారు. కానీ ఈ అల్లుకున్న తీగను తొలగించకపోవడంతో తరచు విద్యుత్ అంతరాయం కలుగుతుందని రైతులు అంటున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పం దించి స్తంభానికి అల్లుకున్న తీగలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

## గణేష్ నిమజ్జనం వద్ద పకడ్బందీ చర్యలు



ప్రజాపక్షం/ హాలియా : నేడు చెక్ పోస్ట్ వద్ద చేపట్టనున్న గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి, ఎస్ఐ సతీష్‌రెడ్డిలు తెలిపారు. నేడు చేపట్టనున్న గణేష్ నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆదివారం నిమజ్జనం చేసే ప్రాంతంలో కాల్వను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి అవసరమున్న సిబ్బందిని ఇక్కడ అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. నిమజ్జన సమయంలో ప్రమాదాలు జరగకుండా క్రేన్లతోపాటు గజఈతగాండ్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. నిమజ్జన సమయంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

ప్రజాపక్షం/చింతలపాలెంః మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోని ట్యాంకు బజార్ వద్ద ఏర్పాటు చేసిన గణనాధుడు 9 రోజులు విశేష పూజలందుకోవడంతో ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు.గణనాధుడి మండపం వద్ద వేసిన గణనాధుడి లడ్డూ వేలం పాటను రూ.11వేల రూపాయలకు కిష్టాపాటి ఆంధరెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది. వెండి పెన్నును ఎర్రబోలు రాజశేఖర్‌రెడ్డి రూ.10వేలకు కైవసం చేసుకోవడం జరిగింది. గణనాధుడిని వెల్లటూరు కృష్ణానది వద్ద నిమజ్జనం చేయడం జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

